# Pattu Jyothi
# పట్టుజ్యోతి
తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 18, Issue No. 12 | E-mail : pattujyothi67@yahoo.com | June 2016
Postal Regn. No.H/SD/297/15-17 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa

## అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం, హైదరాబాద్

తేది 22.5.2016 న సంఘం యొక్క కార్యవర్గ సమావేశము హోటల్ పార్కులేన్ నందు శ్రీ జల్లేపల్లి మురళీధర రావు గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశము నందు ఈ క్రింది నిర్ణయములు తీసుకొబడినవి.

1). అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం యొక్క జాతీయ సర్వసభ్య సమావేశమును తేది. 18.9.2016 న హైదరాబాద్ నందు పట్టుశాలి సంక్షేమ సంఘం, హైదరాబాద్ శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించబడును.

2). ఈ సర్వసభ్య సమావేశము నందు ఒక "సావనీరు" విడుదల చేయుటకు తీర్మానించడమైనది. ఈ "సావనీరు" లో మన కుల బంధువులందరు ప్రకటనల ద్వారా ఆర్థికముగా సంఘ అభివృద్ధికి తోడ్పడవలెనని నిర్ణయించిరి.

3). ప్రకటనల యొక్క ధరలను ఈ క్రింది విధంగా నిర్ణయించడం జరిగినది. a) మొదటిపేజి స్ట్రిప్ (రంగులలో) రూ. 5000/-, b) మొదటిపేజి లోపలి భాగం (రంగులలో) రూ. 10,000/-, c) వెనుక పేజి (రంగులలో) రూ. 20,000/-, d) వెనుక పేజి లోపల (రంగులలో) రూ. 10,000/-, e) పూర్తి పేజి (రంగులలో) రూ. 5,000/-, పూర్తి పేజి (నలుపు + తెలుపు) రూ. 3,000/-, f) సగపేజి రూ. 2,000/-, g) పావు పేజి రూ. 1,000/-, h) పేజిలలో బాక్సు రూ. 500/-.

4). ఈ సమావేశము నిర్వహించుటకు ఈ క్రింది కమిటీలను నియమించడం జరిగినది:

**i) "సావనీరు" కమిటీ** – సర్వశ్రీ అల్లంశెట్టి కేశవరావు, పాలిశెట్టి హేమ శేఖర్, బండారు మోహన రావు, మాడుగుల హరి. **ii) ఆహ్వాన కమిటీ** – సర్వశ్రీ జల్లేపల్లి మురళీధర రావు, అల్లంశెట్టి కేశవరావు గారు, అల్లంశెట్టి కాశిబాబు గారు, అల్లంశెట్టి మోహన రావు గారు, **iii) రిసెప్షన్ కమిటీ** – సర్వశ్రీ అల్లంశెట్టి ఉమాపతి గారు, అల్లంశెట్టి మణికంఠ గారు, డి. హరికృష్ణ గారు, శ్రీమతి అల్లంశెట్టి శాంతామణి గారు, శ్రీమతి అల్లంశెట్టి సంధ్యారాణి గారు, శ్రీమతి మాడుగుల రోజా గారు, శ్రీమతి బాసాశాంతి గారు. **iv) భోజన మరియు వసతి కమిటీ** – సర్వశ్రీ అల్లంశెట్టి కేశవరావు గారు, అల్లంశెట్టి ఉమాపతి గారు, మాడుగుల హరి గారు, **v) ఆర్థిక మరియు సంవిధాన కమిటీ** – సర్వశ్రీ జల్లేపల్లి మురళీధర రావు గారు, అల్లంశెట్టి కేశవరావు గారు, దుంపా మన్మధ రావు గారు.

5). అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘ సర్వ సభ్య సమావేశము యొక్క ఆహ్వాన పత్రంలు అన్ని వివరములతో ప్రతి శాఖకు 30 రోజుల ముందుగా పంపుటకు తీర్మానించడమైనది. శ్రీ అల్లంశెట్టి కాశిబాబు గారి ముగింపు సందేశముతో ఈ సమావేశము సమాప్తమైనది.

**– అల్లంశెట్టి కేశవరావు, ప్రధాన కార్యదర్శి**

## అల్లంశెట్టి పాపారావు చారిటబుల్ ట్రస్టు, హైదరాబాద్

**ఉపకార వేతనముల కొరకు ఆహ్వానం** : 2016-2017 సంవత్సరమునకు పేద మరియు 50శాతం మార్కుల కన్నా ఎక్కువ ఉన్న విద్యార్థుల నుండి ఉపకార వేతనముల కొరకు ధరఖాస్తులను కోరడం అయినది. 6వ తరగతి నుండి డిగ్రి / డిప్లొమా / పోస్టు గ్రాడ్యుయేట్ విధ్యార్థులు ధరఖాస్తు చేసుకొనవచ్చును. ధరఖాస్తుతో పాటు మార్కుల జాబితా, కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం, ప్రస్తుత నివాస చిరునామా, చదువుతున్న తరగతి, ఉత్తీర్ణత అయిన తరగతి మార్కుల శాతం, బ్యాంకు ఖాతా వివరములతో పాటు, తమ గ్రామములోని మన జాతి సంఘం యొక్క అధ్యక్షుడు / కార్యదర్శితో సిపార్సు చేయించి, అల్లంశెట్టి పాపారావు చారిటబుల్ ట్రస్టు, జి-4, డైమండ్ టవర్స్, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్ - 500 003 నకు ఆగస్టు 30వ తేది లోగా అందునట్లు పంపించవలసినదిగా కోరుచున్నాం.

**– అల్లంశెట్టి కేశవరావు, ప్రధాన ట్రస్టీ**

## రాజ మహేంద్రవరం శాఖ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొండేటి బసవరాజు గారు తేది 6.6.2016 న రాజ మహేంద్రవరములో గల ముఖ్యమైన మన కుల బంధువులు సర్వశ్రీ తుగుటి వెంకటేశ్వర రావు, నాగేశ్వర రావు, చంద్రశేఖర రావు, కొండవేటి రమేశ్‌తో సమావేశమైతిరి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో గల మన పట్టణ, జిల్లా, రాష్ట్ర అఖిల భారత సంఘ కార్యక్రమములను వివరించారు, ఉప్పాడ, మూలపేటలో 50 సంవత్సరముల క్రితం మన జాతీయ సంఘ సమావేశము జరిగినది అని తెలియజేసిరి. అప్పటి నుండి ఈ పట్టణములో మన కుల సంఘములు ఉన్నందున ఇప్పుడు దానిని పునర్నిర్మించాలని సమావేశములో తిర్మానించిరి. పట్టణ శాఖ కన్వీనర్‌గా శ్రీ తుగిటి వెంకటేశ్వర రావు గారు వ్యవహరిస్తూ ఉన్నారు. తేది. 5.8.2016 న శ్రావణ శుక్రవారం సాయంత్రం 5.00గం॥లకు శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో సమావేశము జరుపుటకు నిర్ణయించిరి. ఉప్పాడ, మూలపేట, కాకినాడలో గల మన కుల ప్రముఖులను ఈ సమావేశమునకు ఆహ్వానించిరి.

**– కొండేటి బసవరాజు**

## పట్టుశాలి సంక్షేమ సంఘం, శ్రీకాకుళం

తేది. 1.5.2016 న శ్రీకాకుళ పట్టణ సర్వసభ్య సమావేశం పట్టుశాలి సంక్షేమ భవనములో శ్రీ కొండేటి వెంకటరమణ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో గత సంవత్సరములో చేపట్టిన కార్యక్రమముల నివేదికను సమర్పించిరి. తదుపరి సంఘ నూతన కార్యవర్గమును ఎన్నుకొనిరి. కార్యవర్గం : సర్వశ్రీ డా॥ మందుల మోహనరావు - అధ్యక్షులు, అల్లంశెట్టి మహేశ్వర రావు, పాలిశెట్టి మరుళీకృష్ణ - ఉపాధ్యక్షులు, శ్రీ మాదుగుల యర్రన్న బాబు - ప్రదాన కార్యదర్శి, శ్రీ గుంటుకు జనార్దన రావు మరియు శ్రీ పేకల మోహన రావు - సహ కార్యదర్శులు, శ్రీ అల్లంశెట్టి మోహన రావు - కోశాధికారి గాను, సర్వశ్రీ పాలిశెట్టి మల్లిబాబు, జల్లేపల్లి గిరిధర రావు, కొండేటి బసవరాజు, అల్లంశెట్టి హరిబాబులు కేంద్ర కమిటీ సమన్వయ కర్తలుగా ఎన్నుకోబడిరి.

**- బండారు మోహన రావు**

## పురుషోత్తముని రథయాత్ర

నాలుగు ప్రసిద్ధ ధామాల్లోని క్షేత్రాల్లో ఒకటి పూరీ,ఉత్తరాన బద్రీనాథ్; పడమరన ద్వారకానాథ్; తూర్పున పూరీ జగన్నాథ్; దక్షిణాన రామనాథ్ క్షేత్రాలు ప్రసిద్ధి. జీవితంలో ఒకమాటైనా ఈ నాలుగింటినీ దర్శించాలని పూర్వులు కట్టడి చేశారు. ముక్తియే పరమ లక్ష్యమైనా జాతీయ సమైక్యాన్ని కూడా సాధించాలనే లక్ష్యం ఆ యాత్రల లక్ష్యం.

పూరీలోని జగన్నాథుణ్ణి పురుషోత్తముడని పిలుస్తారు. కృష్ణ బలం రామ, సుభద్ర మూర్తులలో ఈ క్షేత్రం ఒక విలక్షణంగా ఉంటుంది. వర్ణాల పట్టింపు ఇక్కడ లేదు. బ్రాహ్మణేతరుడు వండిన ప్రాసాదాన్ని వల్లభాచార్యులవారు స్వీకరించారు. 'సర్వం జగన్నాథం' అనే మాట వాడుకలో వచ్చింది.

రుక్మిణి మొదలైన కృష్ణకాంతలు, రోహిణి ఇంట్లో సమావేశమై, కృష్ణుని ప్రజలీలల గురించి ముచ్చటిస్తున్నారట. ఎవర్నీ లోపలకు రానీయ వద్దని సుభద్రను కాపలా ఉంచారట.ఇంతలో బలరామకృష్ణులే వచ్చారు. సుభద్ర అడ్డుకొంది. లోనున్న వారి మాటలు వీరి చెవినపడ్డాయి. ప్రేమ వృక్షాలుగా ఈ ముగ్గురు మారిపోయారట ' దారుమూర్తులు'అయ్యారు. నారదుడు వచ్చి, "మీరు ప్రేమద్రుమాలుగానే ఉండిపోండి" అని అన్నాడట. కల్పాంతం ఇట్లాగే ఉంటామని కృష్ణుడన్నాడు.

## మరొక కథ

నీలాచలంలో నీలా మాధవుణ్ని దేవతలే అర్చిస్తున్నారని విని ఇంద్రద్యుమ్నుడనే రాజు బయలుదేరాడు. కనబడలేదు విగ్రహం. ఇంతలో-"వృక్షరూపంలో మూర్తి కన్పిస్తుందిలే" అని ఆకాశవాణి పలికింది. కొంతకాలానికి వర్షం పడుతూ ఉండగా నదిలో కొట్టుకొని వచ్చే దుంగను చేశాడు. దానిని విగ్రహంగా మలిచి, పూజించాలని భావించాడు. విశ్వకర్మ, ఒక వడ్రంగి రూపంలో వచ్చి ప్రస్తుతం పూరీలో ఉన్న గుండేచా మందిర ప్రాంతంలో ఏకాంతంగా విగ్రహాన్ని మలుస్తానని, ఈ లోపుగా ఎవ్వరూ తొంగిచూడరదనే ఆంక్ష పెట్టాడు. వడ్రంగి బైటకు రావడం లేదు. ఒకరోజున లోపలికి వెళ్లాడు. పూర్తిగా చెక్కని మూడు మూర్తులున్నాయి. అవే కృష్ణ, బలరామ, సుభద్ర విగ్రహాలు. "రాజా! భయపడకు, ఇది నా నా సంకల్పం. వీటినే ప్రతిష్ఠంచు" అని ఆకాశవాణి పలికింది.

ఇలా పూజించడం రెండు వేల సంవత్సరాల నుండి సాగుతోందని చరిత్రకారులంటున్నారు. ఐదో శతాబ్దానికి చెందిన వరాహమిహిరుని బృహత్సంహితలో ఈ మూర్తుల ప్రస్తావన ఉంది. ఒకటో శతాబ్దానికి చెందిన కుషానుల కాలంలో ఉబ్బెత్తుగా ఉన్న చెక్కడపు పనిపై ఈ మూర్తులున్నాయి. జగన్నాథస్వామి నాలుగు రూపాలున్న మూర్తిగా అర్చనలు అందుకొంటున్నాడు. 1.సుదర్మనరూపంలో - ఒక స్తంభాకారంగా, రంగులులేని మూర్తి. 2. బలభద్ర - తెల్లని ముఖం,కన్నులు, చేతులతో. 3.సుభద్ర - స్త్రీ రూపం, పచ్చని ముఖం, కన్నులతో చేతులు లేకుండా. 4. జగన్నాథుడు - నల్లని ముఖం, గుండ్రని కళ్లు, చేతులతో. ఇవన్నీ కర్రతో చెక్కబడి ఉంటాయి. ప్రతి 12 సంవత్సరాలకు మూర్తులను మారుస్తారు. ఆచార్య వల్లభ సంప్రదాయం ప్రకారం పూజా పద్ధతి ఉంటుంది. రామనుజాచార్యులు, చైతన్య మహాప్రభువు- స్వామిని దర్శించిన మహాత్ములు.

108 కలశాలతో స్వామికి అభిషేకం ఉంటుంది. స్నానానంతరం గణపతి ఆకారంగా వస్త్రధారణ ఉంటుంది. 15 రోజులు ఈ మూర్తులను దర్శనానికి ఉంచరు. ఈలోపుగా వాటికి రంగులను వేస్తారు. తరవాత భక్త దర్శనార్థం కన్పింపచేస్తారు. ఈ కార్యక్రమాన్ని 'నేత్రోత్సవం'అంటారు.

ఆషాడ శుక్ల ద్వితీయనాడు 'జగన్నాథ యాత్ర' మొదలు. లక్షలాది ప్రజలు దీనికై వస్తారు. అక్షయతృతీయ నుండి రథాలను చెక్కుతారు. జగన్నాథుని రథం - నందిఘోష - 45 అడుగుల ఎత్తు - 16 చక్రాలు. ఏడడగుల నడిమి కొలతతో ఉంటుంది . పచ్చని రంగు వేస్తారు.

బలరాముని రథం 'తాలధ్వజం' అని పిలువబడుతుంది. 44 అడుగుల ఎత్తు - నీలపురంగు - 14 చక్రాలు.

సుభద్ర రథం - దర్పదళన్ అనే పేరుతో పిలవబడుతుంది.లేదా దేవీ రథమని పిలుస్తారు. 12 చక్రాలు. ఒక్కో రథం పై ఒక్కో ఋషి విగ్రహం ఉంటుంది. విగ్రహాలను అందులో ఉంచిన తరవాత పూరీ మహారాజు వచ్చి బంగారుచీపురుతో ఆలయాన్ని శుభ్రం చేస్తాడు. ఇది అనాది సంప్రదాయం. జగన్నాథుని నామాలను బిగ్గరగా ఉచ్చరిస్తూ ఆ రథాలను లాగుతారు. గుండీచ మందిరం వరకు ఈ యాత్ర కొనసాగుతంది.

ఆషాడ శుద్దఏకాదశి నాడు శయనోత్సవం ఉంటుంది. ప్రబోధ యాత్ర,కార్తిక శక్లఏకాదశి నాడు ఉంటుంది. ఇక చందన యాత్రకు 21రోజులు పడుతుంది. నరేంద్ర సరస్సులో తెప్పలపై ఉంచి మంగళ వాద్యాలతో, నృత్యవినోదాలతో ఉత్సవం కొనసాగుతుంది.

పెద్ద విమానంతో, జగన్మోహన, నృత్య భోగమంటపాలతో ఈ ఆలయం శోభిల్లుతూ ఉంటుంది. పిరమిడ్ ఆకారంలో ఆలయం ఉంటుంది. అదే విమానం. గుండీచ మందిరం, మార్కండేయ సరస్సు, చందన తటాకం, గోవర్ధన మఠం, హరిదాస్ సమాధి, సోనార్ గౌరంగ్, చక్రనారాయణ, బిల్వేశ్వర, శ్వేతమాధవ స్థలాలు చూడదగినవి.

రోహిణీకుండం, ఇంద్రద్యుమ్న సరోవరం, మార్కండేయ సరోవరం, శ్వేతగంగ,మొదలైన అనేక పవిత్రస్థలాలున్నాయి.

ఏ వర్ణం వారైనా దర్శించుకొవచ్చు. అందరికీ ఒకే ప్రసాద వితరణం. ఇటువంటి యాత్రలు జగన్నాథుని ఆరాధనతో బాటు ప్రజల్లో సౌభ్రాతృత్వాన్ని, జాతీయసమైక్య భావాన్ని కలిగిస్తాయి.

**- దేవరకొండ శేషగిరి రావు**

## AKHILA BHARATHA PATTUSALI SAMSHEMA SANGHAM, HYDERABAD

The Executive Body meeting of the Sangham has held on 22/05/2016 at Hotel Parklane, Secunderabad, presided by Sri J.Muralidhara Rao, President. The following resolutions were passed:

1) To conduct the Annual General Body Meeting of the Sangham to be held on 18/09/2016 at Hyderabad and the function will be hosted by Pattusali Samkshema Sangham, Hyderabad Unit.

2) To release the Souvenir at the A.G.M and requesting all the members to contribute the money though advertisements to strengthen the sangham financially.

3) The tariff for the advertisement are as follows: (a) Strip on the Front page with color- Rs.5,000/- (b) Back side of the Front page in color Rs.10,000/- (c) Back Cover page with color Rs.20,000/= (d) Inside of the Back page with color Rs. 10,000/-, (d) Inside full page with colour Rs.5,000/- (e) Inside full page with block and white Rs.3,000/- (f) Inside half page with block and white RS.2,000/- (g) Inside quarter page with block and white Rs.1,000/= and box in the inside page with block and white Rs.500/-.

4) The following committees were appointed to conduct the AGM. **(i) Souvenir Committee:** Sarvasree Allamsetti Kesava Rao, Palisetti Hemasekhar, Madugula Hari, Bandaru Mohana Rao, **(ii) Invitation Committee:** Sarvasree Jallepalli Muralidhara Rao, Allamsetti Kesavarao, Allamsetti Kasibabu, Allamsetti Mohana Rao **(iii) Reception Committee:** Sarvasree Allamsetti Umapathi, Allamsetti Manikantha, D. Harikrishna, Smt. Allamsetti Santhamani, Smt. Allamsetti Sandyarani, Smt. Madugula Roja and Smt. Basa Santhi. **(iv)Meals & Accommotation Committee:** Sarvasree Allamsetti Kesavarao, Allamsetti Umapathi, Madugula Hari. **(v) Finance & Co-ordination Committee:** Sarvasree Jallepalli Muralidhara Rao, Allamsetti Kesvarao and Dumpa Manmadha Rao.

5) To send the Invitations with all the details for A.B.P.S.S. Annual general Body Meeting to all sanghams in India in 30 days advance. The Meeting was ended with the vote of thanks by Sri Allamsetti Kasibabu.

**-Allamsetti Kesava Rao, General Secretary.**

## MAY REQUEST YOUR CO-OPERATION!

OUR ELDERS: They led India, Fed India, and Taught India. They are the ones who shaped history .They now need our care and support. They need to be encouraged to continue their service to the society are concern and much deserved respect will be only a small tribute to the efforts made by them for creating a better world for the generations follow.

We request our Kulabandhus in Orissa, Tamilnadu, Karnataka and Maharashtra to extend their full support and cooperation to our monthly journal " Pattu Jyothi" and send detailed reportson the welfare activities under taken by the units promptly.

**-Allamsetti Satyannarayana, Honorary Editor.**

## ALLAMSETTI PAPARAO CHARTIABLE TRUST-HYDERABABAD-APPLICATIONS ARE INVITED FOR SCHOLARSHIPS

We are inviting the applications for Scholarships for the Year 2016-17 from the poor and meritorious students. Students studying from 6th Standard to Degree /Diploma/ Post-graduate are eligible for scholarships. The Application Shall be in the following format : Name of the student Fathers name, permanent Address, Present Address, Studying Class percentage of Marks obtained, Bank Account details etc., and the application should be recommended By the Local Pattusali Sangham President/Secretary. The Marks Memo and the income Certificate should be enclosed along With the application. The application can be sent before 30/09/2016 to Allamsetti Papa Rao Charitable Trust, G-4 Diamond Towers, S.D Road, Secunderabad-500003

**- Allamsetti Kesava Rao, Managing Trustee**

## Weaving a success story

COME `NAVARATHRI', the handloom weavers of Chinnavalayam in Perambalur district, work overtime weaving the popular `Venkatagiri' sarees, which are widely marketed in Andhra Pradesh.

There are about 300 weavers in this village.

They have been busy for the past few days as bulk orders from the merchants of Jayamkondam have started pouring in recently in the wake of Dasara and Deepavali celebrations.

The weavers are skilled in weaving this kind of sarees. On an average, a family of weavers, including the children, can produce 24 sarees in a month.

They produce sarees of different designs — `Venkatagiri 100', `Venkatagiri-putta', `Venkatagiri-silk.' Texture and durability varies from one variety to another.

The aged weavers select simple designs while the younger ones prefer intricate designs, which require extra efforts.

Decades ago, the weavers used to get adequate patronage from the local cooperative society. But ever since it has become sick, they entered into a tie-up with the merchants of Jayamkondam.

Date of Publishing : 13-06-16
Date of Posting : 14-06-16

The merchants provide raw materials since the weavers do not have the wherewithal to invest on raw materials. The weavers produce the sarees and get wages at the rate of Rs. 65 per piece.

V. Sivagurunathan, a weaver, says the art of weaving `Venkatagiri' variety has been on the wane in the recent years.

Changes in lifestyle and uncertain wages from merchants have forced the young weavers to opt for other means of livelihood.

The weavers who produce sarees are not trained in any other skill. The number of active looms in the village has dwindled from 2,500 to 500 in the last few years.

The finest variety, `Venkatagiri 100,' because of its light weight, is the much sought after product.

Saree are also woven in Sengunthapuram,Variyankaval, Elaiyur, Kallathur, Andimadam and Marudhur villages.

Apart from weaving `Venkatagiri sarees,' they are adept in making silk saris also.

The vendors and the handloom weavers have developed a mutual trust to such an extent that no new weaver can make his debut in the trade.

**-From Balaganessin M.in Tiruchi.**

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-17** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222